సూర్య
18వ వసంతంలోకి
అన్నమయ్య
సోమవారం 31 మార్చి 2025 : పేజీలు 8


# ఒంటిమిట్ట రామయ్య కల్యాణానికి రండి

**-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆహ్వాన పత్రిక అందించిన టీటీడీ చైర్మన్, ఈవో**



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11వ తేదీ నిర్వహించే స్వామివారి కల్యాణోత్సవానికి విచ్చేయాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె. శ్యామలరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రిని కలిశారు. బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు.






# శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**-రాయచోటిలోని సుధ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ఉగాది వేడుకలు**

**-పంచాంగ పఠనం చేసిన శ్రీ రాచ యోగీష్ స్వామి**

**- నలుగురు ఆదర్శ రైతులను సన్మానించిన జిల్లా కలెక్టర్**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా ప్రజలందరూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం రాయచోటి పట్టణం లోని సుధా ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూర అధ్యక్షతన రెవెన్యూ శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖ, పర్యాటక శాఖల ఆధ్వర్యంలో శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు . కార్యక్రమంలో ముందుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని ఉగాది పండుగ వేడుకలకు వీరభద్ర స్వామి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా ఆహ్వానం పలికారు. అలాగే జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మరియు మదనపల్లె సబ్ కలెక్టర్ మెగా స్వరూప్ లను పూర్ణకుంభంతో ఘనంగా ఆహ్వానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పండుగ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. జిల్లాలో వర్షాలు సమృద్ధిగా కురిసి పల్లెసీమలు పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కళకళలాడాలని అభిలశించారు. ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకమని, ప్రతి ఒక్కరి జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలను సమానంగా స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుందన్నారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు వారికి ఎంతో ప్రత్యేకమని తెలుగు నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆనందంగా ఆరోగ్యంగా సురక్షితంగా జీవించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

**పంచాంగ శ్రవణం చేసిన శ్రీ వీరభద్ర స్వామి ఆలయ అర్చకులు శ్రీ రాచ యోగీష్ స్వామి**

రాయచోటి పట్టణంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయ అర్చకులు శ్రీ రాచ యోగీష్ స్వామి పంచాంగ శ్రవణం చేస్తూ బ్రహ్మ ఈ సృష్టిని ఆవిర్భవింపజేసిన రోజును ఉగాది అని అంటామని పేర్కొన్నారు. ఒక్క తెలుగు సంవత్సరాన్ని ఒకొక్క పేరుతో పిలుస్తామని తెలిపారు. ఈ రోజున ప్రారంభమయ్యే తెలుగు సంవత్సరాన్ని శ్రీవిశ్వావసు నామ సంవత్సరంగా జరుపు కుంటున్నామన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అనగా విశ్వమంతా సమృద్ధిగా అభివృద్ధి చెందాలి అని అర్థం వస్తుందని పేర్కొన్నారు. జీవితంలో ఎదురయ్యే రకరకాల పరిస్థితులను ఏ విధంగా

మిగతా 2లో






**- లేకపోతే ఆందోళన చేస్తాం**

**- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఆరు మండలాల జన సైనికులు**

# పొత్తులో మా వాటా ఎక్కడ...?

**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్:** నూతనంగా ప్రభుత్వం స్థాపించిన పొత్తు రాజకీయాల్లో తమవాట ఎక్కడ అని రాజంపేట జనసేన నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. రాజంపేట నియోజకవర్గంలోని జనసేన కార్యకర్తలు, ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ హక్కుల కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, పొత్తు రాజకీయాలలో తమవాట ఏమిటి? నామినేటెడ్ పదవుల్లో తమకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో జనసేన పార్టీ పొత్తులకు వెళ్లినప్పటికీ జనసేనకులకు నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. గ్రామస్థాయిలోను, పట్టణ స్థాయిలోనూ సొసైటీలు, రేషన్ షాపులు, బ్యాంకులోన్స్ వంటి కీలక అంశాల్లో జనసేన కార్యకర్తలకు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఇంత కాలం పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలను పట్టించుకోకపోవడం లేదని జనసేనకు అండగా నిలబడి పార్టీ బలోపేతానికి పాటుపడిన వారిని పక్కన పెట్టి ఇతర వారిని



మిగతా 2లో

# సంతలో వసూల్ రాజా...

**- గొర్రెల సంత వసూళ్లలో నిలువు దోపిడీ**

**- రైతులకు చుక్కలు చూపిస్తున్న మార్కెట్ కమిటీ కార్యదర్శి,,**

**- వసూలు చేస్తాం, రసీదులు ఇవ్వం,,**

**- భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి,,,**

**- ఇదెక్కడి చోద్యం అంటున్న రైతులు,,,**

**పీలేరు మేజర్ న్యూస్:** సంతలో వ్యాపారాలు జరగాలి, కానీ ఒక అధికారి సంతలో వ్యాపారాలు చేసుకునే రైతులకు చుక్కలు చూపిస్తూ వసూల్ రాజా గా మారిపోయారు. వసూలు చేయడం తప్పిస్తే అందుకు సంబంధించిన బిల్లులు ఇచ్చే అలవాటు ఈ సారు కి లేదు. ఎందుకంటే ఈయన సంతలో ఆడిందే ఆట పాడిందే పాట. నియోజకవర్గంలో కేంద్రమైన పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణంలో ప్రతి ఆదివారం జరిగే గొర్రెలు, మేకలు, పొట్టేళ్ల, మేకపోతు అమ్మకాలపై అక్కడ ఉన్న కార్యదర్శి నిలువు దోపిడీ చేస్తున్నారనీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారపు సంత అన్నమయ్య జిల్లా చిత్తూరు, తిరుపతి జిల్లాలలో కూడా జరుగుచున్నాయి. అయితే పీలేరులో మాత్రం మూడు జిల్లాలలో ఎక్కడలేని విధంగా పెద్దఎత్తున భారీగా వ్యాపారాలు జరుగుతు న్నాయి. సుమారు 50 వేల నుండి 60 వేల వరకు జంతువుల క్రయవిక్రయాలు జరుగుచున్నాయి. తమిళనాడు, కర్ణాటక, రాష్ట్రాల నుండి కొనుగోలుదారులు ఇక్కడికి వచ్చి కొనుగోలు చేసి సుమారు 100 వాహనాలలో 50 ఆటోలలో

2లో



# పరిశుభ్రతపై నడుంబిగించిన అధికారులు

## -సూర్య దినపత్రిక వార్తకు స్పందన



**చిట్వేలి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండలంలో అపరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు అనే శీర్షిక నా సూర్య పత్రికలో వార్త ప్రచురితమైనది అంబేద్కర్ సర్కిల్ దగ్గరలో కళ్యాణమండపం సమీపాన ప్లాస్టిక్ వ్యర్థాలు మెయిన్ రోడ్డుకు పక్కన ఎక్కువ స్థాయిలో నిల్వలు ఉండేవి తక్షణమే స్పందించిన అధికారులు ప్లాస్టిక్ నిలువలను అన్నింటిని తొలగించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు సమస్యలపై మంచిగా కథనాలు రాస్తున్న సూర్యా దినపత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అంతవరకు బాగానే ఉన్నప్పటికీ కార్యాలయ సముదాయములో అపరిశుభ్రత పైన కూడా దృష్టి పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# పట్టపురాయి ఓగూరమ్మ జాతరలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ చాపల శివయ్య



**పెనగలూరు, మేజర్ న్యూస్:** పెనగలూరు మండలంలోని ఈటమార్పురం గ్రామంలో వెలసి ఉన్నటువంటి ఓగూరమ్మ దేవాలయం నందు మార్చి 31 వ తేదీ జాతర సందర్భంగా ఉగాది రోజున అమ్మవారికి పంచామృత అభిషేకాలు ,కుంకుమార్చనులు, శాంతి హెూమాధి కార్యక్రమాలు మరియు అశ్వత్తనారాయణ వృక్ష కళ్యాణము తదుపరి అన్నసంతర్పణ కార్యక్రమాలు చాపల శివయ్య గారి చేతుల మీదగా గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించడం జరిగింది. కడప జిల్లాలో దేవాదాయ శాఖలో ఇన్స్పెక్టర్గా విధులను నిర్వహిస్తున్న చాపల శివయ్య గారు తను నివసిస్తున్నటువంటి ఈటమార్పుర గ్రామంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వ్యవసాయాధి పాడి పంటలు సస్యశ్యామలంగా అభివృద్ధి చెందాలని అనాదిగా నిర్వహిస్తున్నటువంటి ఈ యొక్క పూజా కార్యక్రమాలలో తన వంతుగా తను పాల్గొనడం సంతోషకరంగా ఉందని తెలియజేశారు. అంతేకాకుండా ఈ కలియుగంలో అధర్మం ఎక్కువైందని కావున ప్రజలందరూ ధర్మ మార్గంలో పయనిస్తూ ఆధ్యాత్మికతను పెంపొందించుకుంటూ సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.

# పొత్తులో మా వాటా ఎక్కడ ..?

**(మొదటి పేజీ తరువాయి)** నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించడం దారుణం అన్నారు. జనసేన కార్యకర్తలు తమ హక్కుల కోసం నిలబడి పోరాడుతారని స్పష్టం చేశారు. నామినేటెడ్ పదవులు తమకు తగిన ప్రాధాన్యత లేకపోతే భవిష్యత్తులో పొత్తు రాజకీయాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. గ్రామ మండల స్థాయిలో పార్టీకి విశేషమైన సేవలు అందించినప్పటికీ వారిని పూర్తిగా పక్కన పెట్టేసారన్నారు. సామాజిక ప్రయోజనాలు, ఆర్థిక సహాయాలు అందాల్సిన చోట కూడా జనసేన కార్యకర్తలు కు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. సహకార సంఘాల సభ్యత్వాలు రాకపోవడం, రేషన్ డీలర్లుగా జనసేన కార్యకర్తలను చేయకపోవడం, బ్యాంకు రుణాలు మంజూరు చేయకపోవడం, ప్రభుత్వ పథకాలు గ్రాండ్లు ఇవ్వకపోవడం ఇలాంటి ఎన్నో అవమానాలు జనసేన కార్యకర్తలు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం కార్యకర్తలు కొన్ని కీలక తీర్మానాలు చేసి ముఖ్యంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని ఆయన ప్రత్యేకంగా జోక్యం చేసుకొని జనసేన కార్యకర్తలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నియోజకవర్గం వ్యాప్తంగా 6 మండలాల క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పెద్దిరెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డిలను కలిసిన నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్:** మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డిని మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలసి తిరుపతికివెళ్ళి పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డిని దుశ్శాలువ,పూలబోకేలు అందించి ఘనంగా సన్మానించారు.పండుగ వేళ మాజీ మంత్రి పెద్దిరెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డిలను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.రాజకీయాల్లో పెద్దిరెడ్డి కుటుంబం అత్యంత ప్రజాదరణ కలిగి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తట్టి శ్రీనివాసులు రెడ్డి,దండు శేఖర్ రెడ్డి,మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ పర్వదినాలు సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతిబింబాలు

మదనపల్లెరూరల్,మేజర్ న్యూస్ : భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబాలు పర్వదినాలు అని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి అన్నారు.తన కుమారుడు పసుపులేటి శశికుమార్ తో కలిసి కురవంక మరియు మదనపల్లి నియోజకవర్గం ప్రజలకు ఉగాది,రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అనేక కులాలు,మతాలు వారు జీవిస్తున్నారన్నారు.భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ గొప్పతనమన్నారు. విశాల భారత దేశంలో ప్రజలు అనేక సాంప్రదాయాలను కొనసాగిస్తున్నారన్నారు.మదనపల్లి నియోజకవర్గం సోదర భావంతో మెలిగి,పర్వదినాలను ఐకమత్యంతో చేసుకొని మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారని కొనియాడారు.

# సంతలో వసూల్ రాజా...






**(మొదటి పేజీ తరువాయి)**తీసుకొని వెళ్తుంటారు. వాటిని వాహనాలలో తీసుకొని పోయేవారు మార్కెట్ యార్డ్ గేటు ముందర నిలిపి సిబ్బంది రుసుము వసూలు చేస్తుంటారు. ఒక్కొక్క జంతువుపై 50 రూపాయలు వసూలు చేస్తున్నారు. నిబంధనల మేరకు వాహనాన్ని పక్కకు పెట్టి లెక్కించి వసూలు చేయాలి. సిబ్బంది అలా లెక్క పెట్టకుండా వ్యాపార దారులు నుండి 200 లేక 300 అని చెబితే వారు నమ్మి ఆ మేరకు రుసుము వసూలు చేస్తున్నారు. అయితే వసూలు చేసిన డబ్బుకు రసీదులు కూడా ఇవ్వడం లేదు. కొనుగోలుదారుడు కూడా అడగనందున కార్యదర్శి తో పాటు సిబ్బంది సంబరపడిపోతూ అందిన కాడికి దోచుకుంటున్నారు. చిన్న జంతువు కానీ పెద్ద జంతువు గాని 50 రూపాయల మేర ఇవ్వాల్సిందేనని, నెల వయసు ఉన్న చిన్న మేక పిల్లలను కూడా 50 రూపాయలు వసూలు చేస్తున్నారు. అన్నమయ్య జిల్లా గాలివీడు కు చెందిన ఒక వ్యాపారస్తుడు చిన్న చిన్న మేక పిల్లలపై కూడా రుసుము వసూలు చేస్తూ ఉండటంతో ఆ వ్యాపారస్తుడు సిబ్బందిపై తీవ్రంగా మండిపడ్డాడు. ఒక దశలో గేటు ముందర ధర్నాకు దిగాడు. సిబ్బంది అక్కడ ఉన్నవారు సరిదిద్ది చెప్పి పంపించారు. ప్రస్తుతం ఉన్న కార్యదర్శి ఇక్కడికి రాకముందు ఒక జంతువు పై 40 రూపాయలు వసూలు చేసేవారు ప్రస్తుత కార్యదర్శి ఏకంగా 10 రూపాయలు పెంచేశాడు. టిడిపి ప్రభుత్వం వచ్చి 9 నెలలు కావస్తున్నది. అప్పటినుండి ఇప్పటివరకు పాలకవర్గం లేనందున కార్యదర్శి తన ఇష్టానుసారం డబ్బులు నొక్కేసి సిబ్బందికి ఎవరెవరికి ఎంతెంత ఇవ్వాలో ఇచ్చేసి తాను కాపురం ఉన్న చోటికి వెళ్ళిపోతుంటాడు. ఈయన ప్రతి ఆదివారం మాత్రమే వచ్చి డబ్బు వసూలు చేసుకుని పోతుంటాడు. మార్కెట్ యార్డ్ ఆవరణంలో బాలాజీ అనే వ్యక్తి క్యాంటీన్ నడుపుతున్నాడు .ఈయన నెలకు 15000 రూపాయలు బాడుగ కింద క్యాంటీన్ కి ఇస్తున్నాడు. అయితే బాలాజీ కు కార్యదర్శి పదివేల రూపాయలకు మాత్రం రసీదు ఇస్తున్నాడు. అంతే కాక ప్రతి సోమవారం ఉదయం పశువుల సంత జరుగుతుంది. ఈ పశువుల సంతలో కూడా ఒక్కొక్క పశువుకు 200 వసూలు చేస్తున్నాడు. రసీదులు మాత్రం ఇవ్వడం లేదు. పశువుల సంత వసూల్లో కూడా సగభాగం నొక్కేస్తున్నాడు. ఈ విషయంగా కార్యదర్శి ని వివరణ కోరగా మేము ప్రతి ఒక్కరికి రసీదులు ఇస్తున్నామని, ప్రతి దినం కార్యాలయానికి వస్తూ ఉన్నానని లెక్కలు సరిగా రాస్తున్నామని తెలిపారు. ఇది ఇలా ఉండగా ఒక్క నెలలో నాలుగు ఆదివారాలు సంత జరుగుతుంది . సుమారు నెలకు 3 లక్షల నుండి 4, లక్షల వరకు వసూళ్లు అవుతున్నాయి 9 నెలలకు గాను సుమారు 30 లక్షల నుండి 35 లక్షల వరకు వసూళ్లు కాగా ఇందులో సగం డబ్బును కార్యదర్శి మరియు సిబ్బంది నొక్కేస్తున్నారు. అయితే పశువులకు గాని జంతువులకు గాని ఎలాంటి త్రాగునీటి సౌకర్యం, తాగునీటి తొట్టెలు గానీ, నీడ కల్పించే సౌకర్యాలు గాని ఎలాంటి ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నారు. వ్యాపారస్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో త్రాగునీటి సౌకర్యం గాని మరియు మరుగుదొడ్లు సౌకర్యం కల్పించడంలో విఫలం అవుతున్నారు.రాష్ట్రస్థాయి మార్కెటింగ్ శాఖ అధికారులు ఇక్కడికి వచ్చి వ్యాపారస్తులతో విచారణ జరిపించి మార్కెట్ కమిటీకి వచ్చే ఆదాయాన్ని వీరి జేబుల్లోకి పోకుండా చూడాలని వ్యాపారస్తులు కోరుతున్నారు.



# ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

**(మొదటి పేజీ తరువాయి)**ఎదుర్కోవాలో అంచనా వేసుకొని కష్టాలను ఎదుర్కొనే శక్తిని సంపాదించుకోవడమే పంచాం గ శ్రవణం యొక్క ముఖ్యఉద్దేశం అని పేర్కొన్నారు. ఈనూతన సంవత్సరంలో అందరికీ శుభ ఫలితాలు రానున్నాయన్నారు. భారతదేశం అభివృద్ధి పథంలో పయనిస్తుం దన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చెందబోతోందన్నారు. అన్నమయ్య జిల్లా ఈ సంవత్సరం సస్య శ్యామలంగా ఉండబోతుం దన్నారు. మన అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో అన్ని రంగాలలో ముందు ఉంటుందని పేర్కొన్నారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచుల లాగే (ఆరు రుచులు) ప్రతి ఒక్కరి జీవితంలో రకరకాల అనుభవాలు జరుగుతాయన్నారు. కష్ట సుఖాలను సమానం గా తీసుకొని జీవితంలో ముందుకెళ్లాలనేదే ఉగాది పచ్చడి తినడం వెనక ఉన్న పరమార్థం అన్నారు. అనంతరం రాశిఫలాల గురించి చదివి వినిపించారు.

**తెలుగు భాష ప్రత్యేకతను చాటి చెప్పిన కవి సమ్మేళనం....**

తెలుగు భాష గొప్పదనాన్ని మరియు తెలుగు భాష ప్రత్యేకతను చాటిచెబుతూ తెలుగు పద్యాలతో కవి సమ్మేళనం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. విశ్వావసు నామ తెలుగు సంవత్సరంలో ప్రజలు, జిల్లా, రాష్ట్రం మరియు దేశం సుభిక్షంగా ఉండాలని కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు ఆకాంక్షిస్తూ తెలుగు పద్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, లోక జగన్నాథ శాస్త్రి, అడపాల వెంకటరమణ, రామచంద్ర, అల్లం అశోక్ కుమార్, సుబ్బరాఘవరాజు, సుబ్రహ్మణ్యం గౌడ్, మురళీధర్ రాజు లు పాల్గొన్నారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కేజీబీవీ చిన్నమండెం, జిల్లా పరిషత్ హై స్కూల్ రాయచోటి మరియు రామాపురం, కేజీబీవీ సంబేపల్లి, జడ్పీ హైస్కూల్ (బాలికలు) రాయచోటి, పాఠశాలలకు చెందిన బాలికలు తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేసి తెలుగు సంస్కృతిని చాటి చెబుతూ చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులందరినీ అలరించాయి.

**జిల్లాలో నలుగురు పండితులకు ఉగాది పురస్కారాల ప్రదానం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది సనాతన ధర్మానికి విశేష సేవలు చేసిన వేదపండితులకు అందించే ఉగాది పురస్కారాలలో భాగంగా ఈ సంవత్సరం ఉగాది రోజున... జిల్లాకు చెందిన నలుగురికి 10,116 రూపాయలతో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా.. రామసముద్రం మండలానికి చెందిన పార్థసారధి భట్టర్, పేటీఎం మండలానికి చెందిన సదాశివప్ప, కలికిరి మండలానికి చెందిన నారాయణమూర్తి, ఓబులవారిపల్లి మండలానికి చెందిన వాసుదేవ శర్మ లకు.. దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా.. ప్రభుత్వం నుండి ఒక్కొక్కరికి రూ.10,116 లు సంభావన ప్రశంసా పత్రం, శాలువా కాటన్ పంచ కండువా మరియు పంచాంగ పుస్తకములను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, డిఆర్ఓ మధుసూదనరావు, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ తదితరులతో కలసి అందజేశారు.

**ఆదర్శ రైతులను సన్మానించిన జిల్లా కలెక్టర్**

అన్నమయ్య జిల్లాకు చెందిన నలుగురు ఆదర్శ రైతులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఉగాది పండుగ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ధర్మారెడ్డి, రెడ్డి గఫార్, పెంచలయ్య నాయుడు, జనార్ధన్ రెడ్డి ల సేవలను గుర్తిస్తూ ఉగాది రోజున ఘనంగా సన్మానించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి, సంప్రదాయ ప్రసాదాలను సభికులందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, డిఆర్వో మధుసూదన్ రావు, రాయచోటి తాసిల్దారు నరసింహ కుమార్, దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అధికారి విశ్వనాథ్, పర్యాటకశాఖ జిల్లా అధికారి నాగభూషణం, వివిధ శాఖల జిల్లా అధికారులు, వీరభద్ర స్వామి ఆలయ ఈవో రమణారెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రెడ్డప్పరెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామిని దర్శించుకున్న చమర్తి





**నందలూరు,మేజర్‌న్యూస్ :** ఆదివారం ఉగాది పర్వదినాన రాజం పేట నియోజకవర్గం నందలూరు మండలంలో పర్యటిస్తూ శ్రీ సౌమ్యనాథ స్వామినిదర్శించుకుని రాజంపేట అన్నమయ్య టిడిపిజిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ పూజా రులు చమర్తిని శాలువా కప్పి పూలమాలవేసి సన్మానించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# భారతీయ పర్వదినాలు మతసామరస్యానికి ప్రతీకలు

**– అఖిల భారతీయ గోరక్ష మహాసంఘ్ ఏపీ అధ్యక్షులు వేంపల్లి అష్రఫ్ వెల్లడి**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** భారతీయ పర్వదినాలు మతసామరస్యానికి ప్రతీకలని బీజేపీ నేత,అఖిల భారతీయ గోరక్ష మహాసంఘ్ ఏపీ అధ్యక్షులు వేంపల్లి అష్రఫ్ కితాబునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ మత సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకోవాలని, ఒకేసారి రెండు పెద్ద పండుగలు రావడం గొప్ప విషయమన్నారు. ఆహ్లాదకరమై న వాతావరణంలో ఉగాది,రంజాన్ పండుగలు జరుపుకోవాలంటూ ప్రజలందరికి ఆయన శు భాకాంక్షలు తెలిపారు. నూతన తెలుగు సంవత్సరాది అయిన ఉగాది,నెలరోజుల పాటు ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షలు ఆచరించి జరుపుకునే రంజాన్,ప్రపంచానికి ఆదర్శవంతమైన జీవన విధానాన్ని అందిం చిన సీతారాముల పండుగ శ్రీరామనవమి, తెలుగు ప్రజల నూతన సంవత్సరాది ఉగాది అని మత సంప్రదాయాలను గౌరవిస్తూ శాంతియుత,ఆహ్లాదకర వాతావరణంలో భక్తి భావంతో ఉగాది,రంజాన్ శ్రీరామనవమి పండుగలను జరుపుకోవాలని వేంపల్లి అష్రఫ్ కోరారు. శాంతియుత ఆనంద వాతావరణం లో,ఒకరి మతాచారాలను మరొకరు గౌరవించుకుంటూ భక్తి శ్రద్ధలతో రంజాన్, ఉగాది,శ్రీరామనవమి వేడుకలను జరుపు కోవాలని సూచించారు. మత సామర స్యానికి ప్రతీకగా అన్ని మతాల ప్రజల సహ కారంతో అధికారులు దేవాలయాలు, మసీదులు ఈద్గాలు వద్ద ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండాప్రార్ధనలు,పూజలుజరిగేలా ఏర్పాట్లు చేయాలని పండుగ వేడుకల సమయంలో ఆలయాలు,మసీదుల వద్ద అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలంతా ఉగాది,రంజాన్, శ్రీరామనవమి పండుగవేడుకలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తిభావంతో జరుపుకునేందుకు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.



## రాయచోటి పురపాలక సంఘం

### బహిరంగ వేలము ప్రకటన

ఆర్.సి.నెం.5052/ఎ1/2019 తేది:30.03.2025

2025-2026 సం॥నకు అనగా తేది:09.04.2025 నుండి తేది:31.03.2026 అంత్యమగు వరకు దినసరి కూరగాయల మార్కెట్టు మరియు టౌన్ గేటుకు సంబంధించిన ఫీజులు మరియు గేట్లు వసూలు చేసుకునే గుత్త హక్కు తేది:08.04.2025న మంగళవారము ఉ॥11.00 గం॥లకు మున్సిపల్ ఆఫీసు నందు కమీషనరువారిచేగాని లేదా వారిచే అనుమతి పొందిన వారిచేగాని బహిరంగ వేలము వేయబడును. ఈ వేలము 1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలటీల చట్టము మరియు విధులు వేలపు ప్రకటనలోని షరతులు మరియు ఆస్తుల షెడ్యూలుకు లోబడివుండును. గుత్తల వేలముల పాట విడివిడిగా వేయబడును. ధరవత్తు బ్యాంకు డి.డి. / నగదు / డిపాజిట్ రూపములో చెల్లించి వేలములో పాల్గొను వారు ఈ ప్రకటన షరతులకు లోబడి వేలము నందు పాల్గొనవలెను. వేలములలో పాల్గొనువారు వేలమునకు ముందు వేలపు షరతులు పూర్తిగా అంగీకరించినట్లు వ్రాతమూలకముగా కమీషనరుగారికి తెలుపవలెను. వేలమునకు ముందుగా పాటదారులు, ఈ క్రింద తెలిపిన మొత్తము వేలపు డిపాజిట్లు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలెను మరియు డిపాజిట్ చెల్లింపు, సాల్వెన్సీ ధృవపత్రములు, ఆస్తి తాలుకా ధృవపత్రములు మరియు ఇ.సి. నకళ్ళు అటెస్టేషన్‌తో తేది:07.04.2025 సా॥5.00 లోపల కార్యాలయమునకు సమర్పించవలెను మరియు ఆ రోజే సదరు ధృవపత్రములను పరిశీలించబడును. ధృవపత్రములు ఎవరి పేరు మీద వున్నవో వారు మాత్రమే వేలము పాటలో పాల్గొనవలెయును. తదుపరి సమాచార నిమిత్తము కార్యాలయము పనిచేయువేళలలో రెవెన్యూ ఇన్స్‌పెక్టరువారితో సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది.

| వ. నెం. | గుత్త వివరములు | గుత్త కాలపరిమితి | ధరావత్తు డి.డి. / నగదు | కమీషనరు / మండల రెవెన్యూ అధికారి గారిచే జారీ చేయబడిన సాల్వెన్సీ పత్రము |
|---|---|---|---|---|
| 1 | దినసరి కూరగాయల మార్కెటు | 09.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ॥4,00,000/-లు | రూ॥5,00,000/-లు |
| 2 | టౌన్ గేట్లు | | రూ॥2,00,000/-లు | రూ॥3,00,000/-లు |

మార్కెటు గుత్త వేలములో హెచ్చుపాట ఖాయపరిచిన తదుపరి గుత్తదారులు గుత్తకాలపు 3 మాసముల గుత్తకు సమానమైన మొత్తమునకు ధరవత్తు చెల్లించవలెను. మిగిలిన 9 మాసముల గుత్త మొత్తమునకు స్థానిక రికగ్నైజ్డ్ బ్యాంకువారి హెచ్చు పాట మొత్తమునకు బ్యాంకు గ్యారంటి, ఈ కార్యాలయపు ఉత్తర్వులు అందిన 7 దినముల లోపల సమర్పించవలెను. సదరు బ్యాంకు గ్యారెంటి అప్పగించిన తదుపరి మాత్రమే మార్కెటు గుత్త వసూలు చేయుటకు అనుమతించబడును మరియు గుత్తదారులు తమ సొంత ఖర్చులతో 7 రోజుల లోపల సబ్ రిజిష్టరువారి కార్యాలయములో గుత్త అగ్రిమెంటును రిజిష్టరు చేయించుకొని కార్యాలయమునకు సమర్పించవలెను.

**కమీషనరు**
**రాయచోటి పురపాలక సంఘం**

**నోటు:** 1) సర్వీసు ట్యాక్స్ రూల్సు 1994 మేరకు ఉతిర్ణుడైన పాటదారులు గుత్త మొత్తముపై రూ॥15.00% అదనముగా సర్వీసు ట్యాక్స్ లేదా జి.యస్.టి. 18%(జి.యస్.టి. యాక్టు, 16/2017) మేరకు ఈ కార్యాలయమునకు చెల్లించవలెను.
2) వేలము పాటలో పాల్గొనవారు పురపాలక సంఘమునకు ఎటువంటి బకాయిలు వుండరాదు. అట్లు ఏవైన బకాయిలు వున్నచో వారు పాటలో పాల్గొనరాదు. అట్లు తప్పిన యెడల సదరు పాటదారులు అనర్హులుగా గుర్తించబడును.
3) మున్సిపల్ కమీషనరు / మండల రెవెన్యూ అధికారిచే పొందిన సాల్వెన్సీ సర్టిఫీకెట్లు మాత్రమే వేలమునకు ముందు రోజు కార్యాలయమునకు సమర్పించవలెను.
4) వేలము పాట రద్దుపరచుటకుగానీ, వాయిదా వేయుటకుగానీ, కమీషనరుగారికి పూర్తి అధికారము కలదు.
5) వేలము నందు పాల్గొను వారు పాస్‌పోర్టు సైజ్ ఫోటు మరియు అడ్రస్సు గెజిటెడ్ ఆఫీసరుచే అటెస్టెడ్ చేయించి సమర్పించవలెను.
6) వేలము పాటలో అర్హత పొందిన వారు 7 రోజుల లోపల జి.యస్.టి. రిజిస్ట్రేషన్ నెంబరు సమర్పించవలెను.
7) డిపాజిట్టు చెల్లించి వేలముపాటలో పాల్గొని, గుత్తను పొందిన గుత్తదారులు, గుత్తను నిరాకరించిన యెడల, గెజిట్‌లోని షరతుల మేరకు డిపాజిట్‌ను వాపసు చేయబడదు.



# 85 మంది పేద ముస్లింలకు నిత్యావసర సరుకులు డోర్ డెలివరీ



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని ముస్లిం యువ నాయకులు షేక్ సలీం ఆధ్వర్యంలో 85 రకాల నిత్యావసర సరుకులను పేద ముస్లింలకు పంపిణీ చేసినట్లు సలీం తెలిపారు. ఈ సందర్భంగా పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా పేద ముస్లింలకు సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని, ముఖ్యంగా పవిత్ర రంజాన్ మాసంలో ఈ సరుకులను అందజేయడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. అయితే గుర్తింపుకలిగినపేద ముస్లింలకు సరుకులను 85 కుటుంబాల వారికి ఇంటి వద్దకే డోర్ డెలివరీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాదిక్ ఖలీల్ సాయి ఫీర్, బషీర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవిశ్వావసునామ ఉగాది పండుగ ఎంతో శుభప్రదమైంది

**– విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మునిగోటి శ్రీనివాస శర్మ వెల్లడి**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఉగాది తెలుగు ప్రజల తొలి పండుగ. కొత్త సంవత్సర వేడుక. ఉగాది పండుగంటే తెల్లని మల్లెలు,పుల్లని మామిళ్ళు,తియ్యని చెరకులు,లేత మామిడి చిగుళ్ళ,చేదుపూతల వేపపువ్వులు,కవి సమ్మేళనాలు,పండితుల పంచాంగ పఠణ శ్రవణాలు,చిగుళ్ళు తిన్న కోకిలల కిలకిలారావాలు, షడ్ర షోపేతమైన బొబ్బట్లు,పులిహోరా, పాయసము,వడలు మొదలు గునవి ఉగాది పండుగ వంటలుఆ రుచులన్నింటి సమ్మేళనంగా మన జీవితం ఉంటుందనే మనకు ఈ "ఉగాది" చెప్పకనే చెబుతున్న జీవిత నగ్నసత్యం. అటువంటి ఈ నూతన విశ్వావసు నామ తెలుగు సంవ త్సరాది ఉగాది మీ జీవితాలలో నూతన కాంతులు వెదజల్లాలని,ఈ విశ్వావసు నామ సంవత్సరము నవవసంత శోభలతో అందాలు విం ్బూసిన ఆనంద నందన వనములా మందార మకరంద మాధుర్యాలను విరజిమ్ముతూఅనురాగ అనుభూతులను అందించాలని మనసారా ఆకాంక్షిస్తూ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మునిగోటి శ్రీనివాస శర్మ తెలుగు ఉగాది పండుగ నవ్య శుభాకాంక్షలు తెలిపారు. ఉగాదిలో ఉగ అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది. అంటే సృష్టి ఆరంభమైన దినమే ఉగాది. యుగం అనగా 'ద్వయం' లేదా 'జంట' అని అర్థం. ఉత్తారయణ,దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది. ఉగాది అంటే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ. తెలుగు సంవత్సరం ఈ రోజు నుంచే ప్రారంభం అవుతుంది. తెలుగువారే కాకుండా మరాఠీలు కూడా ఈ రోజు 'గుడిపడ్వా'గా,తమిళులు 'పుత్తాండు' అనే పేరుతో,మలయాళీలు 'విషు' అనే పేరుతో,సిక్కులు 'వైశాఖీ'గా, బెంగాలీలు 'పోయ్ లా బైశాఖ్'గా జరుపుకుంటారు. ఉగాది రోజు ముఖ్యమైన వంటకం ఉగాది పచ్చడి. షడ్రచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంది. పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి,అనుభవానికి ప్రతీక. బెల్లం తీపి ఆనందానికి



ప్రతీక,ఉప్పు జీవితంలో ఉత్సాహం,రుచికి సంకేతం,వేప పువ్వు చేదు బాధకలిగించే అనుభవాలు,చింతపండు పులుపు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు,పచ్చి మామిడి ముక్కలు వగరు కొత్త సవాళ్లు,కారం సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు ఉగాది పచ్చడి అర్థం.

# మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు

– ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు – రూ.23.75 కోట్లు నిధులు విడుదల



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు కావడంతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో స్టేట్ గెస్ట్ హౌస్ లో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ అజాజ్ అహ్మద్ ఇతరవైద్యులు సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి సంబంధించి కొత్త సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని ఏప్రిల్7వతేదీకొత్త సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయటం జరుగుతుందన్నారు. ఈ క్రిటికల్ కేర్ యూనిట్ కు అతి తొందరలోశంకుస్థాపనచేసి పనులు ప్రారంభిస్తామన్నారు. రాయచోటిప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా నలుమూలల నుంచి ఎంతోమంది రోగులు వస్తుం టారని వైద్యులు వారిని సోదరుభావంతోపలకరించిమెరుగైనవైద్య సేవలు అందిం చాలన్నారు. గతంలో ఎంతో వెనుకబడి ఉన్న రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి అన్నివసతులుకల్పిం చడంజరిగింద న్నారు. వైద్యులందరూ సమయపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్య సేవలందించి రాయచోటి పట్టణానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. వైద్యులకు ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించు కోవచ్చునని మంత్రి తెలిపారు.అనంతరం సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆయుష్మన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్టక్చర్ మిషన్ పథకంలో భాగంగా రాష్ట్రానికి 5 క్రిటికల్ కేర్ బ్లాక్లు మంజూరు అయ్యాయనిఅందులోమనరాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు కావడం ,అందుకు కృషి చేసిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి రాయచోటి నియోజక వర్గ ప్రజలు, రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలిపారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో 50 బెడ్లతో అత్యాధునిక క్రిటికల్ కేర్ ఐసియు విభాగం రూ. 23.75 కోట్లతో ఏర్పాటు కానున్నదని ఆయన తెలిపారు. క్రిటికల్ కేర్యూనిట్ మంజూరు కావడంతో రాయచోటి నియోజ కవర్గ ప్రజల ఆరోగ్యానికి గొప్ప వరంగా మారిందన్నారు. రాయచోటి ఏరియా ఆసుపత్రికి అత్యాధునిక క్రిటికల్కేర్బ్లాక్ కేటాయించడంతో రాయచోటి చరిత్రలోఓ చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోనున్నదన్నారు. ఈ క్రిటికల్ కేర్ లో అత్యవసర వైద్య సేవలు అందు బాటు లోకి రానున్నాయని తెలిపారు. ప్రమాదాలకు గురైన వారు, తీవ్రమైన అనారోగ్యంతో ఉన్న వారికి ఈ క్రిటికల్ కేర్లో మెరుగైన చికిత్సలు అందనున్నాయని తెలిపారు.

# రంజాన్ సకల శుభాలను అందించాలి

- క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలియిక రంజాన్
- రంజాన్ మాసంలో వికసించిన ఆధ్యాత్మికత, ప్రేమ,దయ, సామరస్యపు కుసుమాలు ప్రజల జీవితాలలో గుభాళించాలి
- శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రంజాన్ మాసం క్రమశిక్షణ, ధాతృత్వం, ధార్మిక చింతనల కలియిక అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. నెలరోజులు కఠోర వ్రతం పాటించిన వారి శ్రమకు పరిపూర్ణ ప్రతిఫలం లభించే రోజు అని ఆయన అన్నారు. రంజాన్ మాసంలో వికసించిన ఆధ్యాత్మికత, ప్రేమ, దయ, సామరస్యపు కుసుమాలు ప్రజల జీవితాలలో గుభాళిం చాలనిఆయన ఆకాంక్షించారు. ఉపవాసంతో ఆకలి దప్పులతో మనిషిని భాదించడం కాదు పేదవాడి ఆకలి బాధలు తెలుసు కోవడమే ఇస్లాం ఉద్దేశ్యమన్నారు. దుష్టచింతల్ని , దురాగతాన్ని, కుహన సంస్కారాన్ని ఎదుర్కొని సత్ప్రవర్తనను నమాజ్ నేర్పిస్తుందన్నారు.ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ గ్రంథం ఆవిష్క రించిందనీ, రోజా (ఉపవాస వ్రతం) ఆరాధనను దైవం ఈ మాసం లోనే నిర్ణయించినందున రంజాన్ పండుగకు పవిత్రత,గొప్పదనం వచ్చాయని ఆయన వివరించారు.సకల శుభాలను సమృద్ధిగా ఈ రంజాన్అందించాలనిఆకాంక్షించారు. రాయ చోటి ప్రాంతం మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# పాస్టర్ ప్రవీణ్ పై సమగ్ర విచారణ చేపట్టాలి

శాంతియుతంగా క్రైస్తవుల నిరసన




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని ఎస్ ఏ ఎల్ సి చర్చి సంఘస్తులు ఆదివారం పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానిక టోల్గేట్ వద్ద నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ ఇమ్మానియేల్ బాబు మాట్లాడుతూ ఎంతో మంచి పేరు ఉన్న పాస్టర్ ప్రవీణ్ ఆకస్మికంగా మృతి చెందడం క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసినట్లుగా ఉందని దైవ సేవకులు గా గుర్తింపబడిన పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టి నిజాలను నిగ్గు తేల్చాలని వారు పేర్కొన్నారు.

# కలెక్టర్ ఆధ్వర్యంలో ఘన సత్కారం అందుకున్న గంగనపల్లె వెంకటరమణ



**రాజంపేట,మేజర్ న్యూస్ :** విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో రాజంపేటకు చెందిన తెలుగు పండితులు, కవి, రచయిత గంగనపల్లి వెంకటరమణ ఘన సన్మానం అందుకున్నారు.రాయచోటి పట్టణ శివారులోని సుధా కన్వెన్షన్ హాల్ నందు కలెక్టర్ అధ్యక్షతన ఆదివారం ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో గం గనపల్లి వెంకటరమణ ఉగాది ప్రాశస్త్యం గురించి, అన్నమయ్య జిల్లా విశిష్టత గురించి పద్య కవితలను రచించి గానం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ చామకూరి శ్రీధర్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, జిల్లా పోలీసుసూపరిండెంట్విద్యాసాగర్ నాయు డు, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వై సుబ్రహ్మణ్యం, భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ తదితరుల చేతుల మీదుగా ఆయన శాలువా, పూలమాల, జ్ఞాపికలను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో రాయచోటికి చెందిన ప్రముఖ అవధాని లోకా జగన్నాథశాస్త్రి, రాజంపేటకు చెందినగుండ్రాతిసుబ్రహ్మణ్యంగౌడ్, నంద లూరుకు చెందిన అల్లం అశోక్ కుమార్, ఓబులవారిపల్లిమండలం వై.కోట గ్రామానికి చెందినఅడపాలవెంకటరమణ,రైల్వే కోడూరు కుచెందినచమర్తిసుబ్బరాఘవరాజు, పీలేరుకు చెందిన జలకనూరి మురళీధర్ రాజు, రాయ చోటికిచెందినడాక్టర్మండ్లరామచంద్ర తది తర కవులు పాల్గొని కవితా గానం చేశారు.



# డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారికి కీలక బాధ్యతలు

– ఆల్ ఇండియా గోల్డ్ స్మిత్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా నియామకం – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ ప్రకటన

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా గోల్డ్ స్మిత్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిని నియమిస్తూ అఖిల భారత స్వర్ణకారుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ ప్రకటించారు.విజయవాడ ఆంధ్రప్రదేశ్ గోల్డ్మన్ యూనియన్ రాష్ట్ర కార్యాలయం నందు తెలుగు వారి తొలి పండుగ ఉగాది రోజున అఖిల భారత స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ ప్రకటించడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం తరపున మదనపల్లెకు చెందిన డా.అప్పినపల్లి భాస్కరాచారి ఈసీ సభ్యులుగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి కుర్లపల్లి రంగాచారి మాట్లాడుతూ స్వర్ణకారుల అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలలో తన సేవల ద్వారా జాతీయస్థాయిలో స్వర్ణకారులలకు మరిన్ని సేవలం దించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామ న్నారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి స్పందిస్తూ తనపై విశ్వాసంతో అప్పగించిన బాధ్యతకుగాను అఖిల భారత స్వర్ణకారుల సంఘం ఎపి అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ మరియు ప్రోత్సహించిన ఆంధ్రప్రదేశ్ స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి కుర్లపల్లి రంగాచారికి కృతజ్ఞతలు తెలిపారు.జాతీయ స్థాయిలో స్వర్ణకారుల అభివృద్ధి,సంక్షేమం కోసం తమవంతు క్రియాశీలక పాత్ర పోషించి అండగా ఉంటామన్నారు.



# శ్రీ కోదండ రామాలయంలో పంచాంగ శ్రవణం

**అధిక సంఖ్యలో ఆలయానికి భక్తులు హాజరు - పంచాంగ శ్రవణాన్ని వినిపించిన ఆలయ ఆస్థాన పురోహితుడు ఏలేశ్వరం,గురుస్వామి శర్మ**



**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో తెలుగు నూతన శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పర్వదిన సందర్భంగా ఆదివారం టీటీడీ పర్యవేక్షణలో కోదండ రామాలయ ఆస్థాన పురోహితుడు, మండల పురోహితుడు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ శాస్త్రోక్తంగా పంచాంగ శ్రవణం వినిపించడం జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు పర్వదిన సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలతో ఆభరణాలతో అద్భుతంగా అలంకరించి ఆలయంలోని మధ్యమంటపములో పల్లకిపై ఆశీనులను గావించారు. అనంతరం ఆలయ స్వస్తి పుణ్యా వాచనము మహా గణపతి పూజ ,లక్ష్మీ పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనాదికాలం నుంచి వస్తున్న సాంప్రదాయం ప్రకారం వంశం పారంపర్యంగా సంక్రమించిన రామాలయ ఆస్థాన పురోహితుడు మరియు మండల పురోహితుడు ఏలేశ్వరం .గురుస్వామి శర్మ ముందుగా శ్రీ కోదండ రామస్వామి ,లక్ష్మణస్వామి, సీతాదేవి, ఆంజనేయ స్వామి వారికి సంవత్సరాంతం ఆదాయం, వ్యయం తెలియజేసిన అనంతరం, వచ్చిన భక్తులకు వారి వారి నామధేయం ప్రకారం సంవత్సరాంత ఆదాయ, వ్యయాలు, రాజ పూజిత ,అవమానాలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పంటలు, వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు, బంగారు ,వెండి, ఇనుము, రాగి, ఇత్తడి, పంచ లోహాల, నిత్యావసర సరుకుల ధరలు, గ్రహణాలు తదితర పంచాంగ విషయాల గురించి వివరంగా తెలియజేయడం జరిగింది. ఉగాది పర్వదిన సందర్భంగా పలు ప్రాం





తాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి రామయ్య దర్శనం గావించి సంవత్సరాంత పంచాంగ విశేషాలను ఆసక్తిగా తెలుసుకొని తీంర్థప్రసాదాలు స్వీకరించి ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆలయమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది.

## జనసేన పార్టీ కార్యాలయములో ఉగాది వేడుకులు



**రాజంపేట,మేజర్‌న్యూస్:** రాజంపేట నియోజకవర్గం, రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయము (యల్లటూరు భవన్) నందు రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలోశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని అభిమానులు , జనసేన శ్రేణులు, ఎన్డీఏ కూటమి శ్రేణులు, బంధువులు, మిత్రుల సమక్షంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో వున్న తెలుగువారందరికీ మరియు రాజంపేట పార్లమెంటు , నియోజకవర్గ ప్రజలకు నా తరపున రాజంపేట జనసేన సైనికులు, వీరమహిళల తరపున ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ. ఈ నూతన సంవత్సరంలో ప్రకృతి అనుకూలించి పాడి పంటలు సంవృద్ధిగా ఉండాలని, అభివృద్ధిపథంలో మన రాష్ట్రం ముందంజలో ఉండాలని కోరుకుంటున్నానని .తెలుగు ప్రజల ఆశలు నెరవేరాలని ఆశిస్తున్నానని. ప్రస్తుత మన ఉమ్మడి కూటమి ప్రభుత్వం లో ప్రజల కోరికలు ఫలించాలని ఆకాంక్షిస్తున్నానని. రైతులు, చేనేత కళాకారులు, శ్రామిక వర్గాలతోపాటు , ప్రతీ కుటుంబానికి శాంతి, సౌభాగ్యాలను ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాని తెలిపారు.



## విశిష్ట సేవలకుగాను ఎన్.మునిగోపాలకృష్ణను వరించిన డాక్టరేట్

**- శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఏ.పి.సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.ముని గోపాలకృష్ణకు డాక్టరేట్ ప్రదానం చేశారు. హైదరాబాదులోని బిర్లా ప్లానిటోరియం నందు ఆడిటోరియంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది.సీనియర్ సిటిజన్లకు రాష్ట్ర,జాతీయ స్థాయిలో అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఢిల్లీ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ డే స్ప్రింక్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది.ఎన్.మునిగోపాలకృష్ణ యం.ఏ (యస్.వి యూనివర్సిటీ) బి యడ్ (మద్రాస్ యూనివర్సిటీ), పి.జి.డిప్లమ అడల్ట్ ఎడ్యుకేషన్ (యస్.వి యూనివర్సిటీ),డిప్లమా ఇన్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ (యస్.వి.యూనివర్సిటీ) రెగ్యులరుగా చేశారు.వీరికి యస్.వి.యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగాను పురస్కారం అందుకోవడం జరిగింది.అంతే కాకుండా ఇది వరకే 5 జాతీయ అవార్డులు,13 రాష్ట్ర అవార్డులు అందుకోవడం జరిగింది.కనువిప్పు, ఆవేదన అనే రెండు లఘు చిత్రాలను వారి సతీమణి ధనలక్ష్మి నిర్మాతగా తీయడం జరిగింది.తద్వారా రాష్ట్ర మరియు దేశవ్యాప్తంగా వయో వృద్ధులకు ఒక గొప్ప సందేశాన్ని అందించారు.ఉపాధ్యాయుడి గా కూడా విశిష్ట సేవలు అందించి బెస్ట్ టీచర్ అవార్డుతో పాటు ప్రశంసలు పొందారు.సీనియర్ సిటిజనుగా ఎపి స్టేట్ గవర్నమెంట్ బెస్ట్ సీనియర్ సిటిజెన్ అవార్డు,డాక్టర్ అబ్దుల్ కలాం అవార్డు,జాతీయ నంది పురస్కారం,జాతీయ శ్రీకృష్ణదేవరాయల అవార్డుల ఇదివరకే అందుకొన్నారు.ఈసందర్భంగాసీనియర్‌సిటిజన్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ చంద్రరావు,మోతుకూరి వెంకటేశ్వర రావు,పరమేశ్వర్ రెడ్డి,సూర్యనారాయణతోపా టు మదనపల్లె పట్టణంలో సీనియర్ సిటిజన్లతోపాటు పలువురు ప్రముఖులు మునిగోపాలకృష్ణ డాక్టరేట్ అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ఉగాది పురస్కారం అందుకున్న బహుభాషా కళాకారుడు



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహుభాషా నాటక, వెండితెర, బుల్లితెర నటుడు ఖాదర్ బాష షేక్ ఉగాది పురస్కారం అందుకున్నారు. శ్రీ విశ్వావసునామ సంవత్సరం సందర్భంగా ఆదివారం రాజంపేట లోని జిఎంసి కళామందిరంలో రాయలసీమ కళా పీఠం ఉగాది సంబరాలను నిర్వహించింది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని ఎంపిక చేసి పురస్కారాలు ప్రధానం చేశారు.పీలేరుకుచెందినఅంతర్జాతీయ బహుభాషా నాటక, వెండితెర, బుల్లితెర నటుడు ఖాదర్ బాష షేక్ కూడా కళా రంగం నుంచి ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాయల సీమ కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు టీ. లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు షామీర్ బాష ఇతర అతిథులు పురస్కార గ్రహీతలకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందించి, శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమకళాపీఠం నాయకులు, సభ్యులు ఎస్. వెంకటరమణ, టి.వేణు గోపాల్, కృష్ణ కుమార్, అత్తికేరి కృష్ణ, మద్దిపట్లవెంకటేశ్వర్లు నాయుడు,నరసింహ, రవీంద్ర, రమేష్ గుప్త, రాజశేఖర్,రామాంజ నేయులు, వేణుగోపాల్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాన్ని అందుకుంటున్న జలకనూరి మురళీధర్ రాజు

**పీలేరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువజనభ్యుదయం, పర్యాటక సాంస్కృతిక శాఖచే నిర్వహించబడిన తెలుగు నూతన సంవత్సర విశ్వావసు ఉగాది వేడుకలు రాయచోటి సుధా కన్వెన్షన్ హాల్ లో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం, పంచాంగ శ్రవణం, నృత్య ప్రదర్శనలతో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా అష్టదిగ్గజకవులనే పేరుతో అన్నమయ్య జిల్లాలోని ఎనిమిది మంది కవుల చేత కవి సమ్మేళనంనిర్వహించారు.ఇందులో భాగంగా జలకనూరి మురళీధర్ రాజు తెలుగుభాషా అభివృద్ధిపై పద్య కవితను గానం చేశారు. అనంతరం కలెక్టర్ శ్రీధర్ చామకూరి , సూపరెండెంటాఫ్ ఆఫ్ పోలీస్ విద్యాసాగర్ నాయుడు చేత శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతోఉగాదిపురస్కారాన్ని అందుకొన్నారు.



# శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అంతా మంచి జరగాలి

– వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్ ఆకాంక్ష



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** విశ్వావసు నామ సంవ త్సరంలో ప్రజలకు అంతా మంచి జరగాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆకాంక్షించారు. ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆహ్వానం మేరకు మదనపల్లె ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రసన్న వెం కటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వదం తీసుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు అంతా మంచి జరగాలని ఆకాంక్షిం చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజ లందరికీ మదనపల్లె నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మంచి జరగాలని ఆయన కోరుకున్నారు.నియోజకవర్గ ప్రజలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఏడాది బాగా వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు తులతూగాలని కోరుకున్నారు.మదనపల్లె నియోజ కవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటా యన్నారు.ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతామని చెప్పారు.మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు. ఈఏడాది మంత్రిపెద్దిరెడ్డిరామ చంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి అన్నివిధాలా కలిసి రావాలని భగవంతున్ని కోరుకున్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని,ఈ విశ్వావసు నామ సంవత్సరంలో అయిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామిలు నెరవేర్చడానికి ప్రయత్నం చేయాలని సూ చించారు.ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్.ఐ.కరీముల్లా,బీరంగి రేవతి,శారదా రెడ్డి, 3వ వార్డు నూర్,కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,మాధవ రెడ్డి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వేడుకగా జగదభి రాముని గ్రామోత్సవం







**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్** : తెలుగు నూతన విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా ఆదివారం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో టీటీడీ పరిపాలనలో అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ముందుగా అర్చకులు శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అభిషేకించి నూతన వస్త్రాలతో అలంకరించారు. ఉదయం శాస్త్రోక్తంగా శ్రీ కోదండ రామాలయ ఆస్థాన పురోహితుడు మరియు మండల పురోహితుడు ఏలేశ్వరం .గురుస్వామి శర్మ నేతృత్వంలో టీటీడీ పరిపాలకులు పంచాంగ శ్రవణం భక్తులకు వినిపించారు. సాయంకాలం జగదభిరాముని గ్రామోత్సవం నిర్వహించారు. ఒంటిమిట్ట పురవీధుల గుండా స్వామివారి ఉత్సవం కమనీయంగా సాగింది. ధనుర్బాణా లంకరణ శోహితుడై సతీ సోదర సమేతంగా శ్రీ కోదండ రామస్వామి సాక్షాత్తుగా ఊరేగింపుగా వస్తున్నట్లుగా భక్తుల హృదయాల్లో భావనలు సాక్షాత్కరించాయి. ఒంటిమిట్ట పుర ప్రజలే కాకుండా పలు ప్రాంతాలకు చెందిన భక్తజనులు ఉత్సవంలో పాల్గొని యధాశక్తిగా తాంబూలం టెంకాయ పూలు పండ్లు ఫలాలు సమర్పించి శ్రీరామనామ కీర్తనలతో, భజనలతో గ్రామోత్సవాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. మంగళ వాయిద్యాల నడుమ జగదభిరాముని గ్రామోత్సవం భక్తి పరవశంతో కనుల విందుగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ టిటిడి సిబ్బంది పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో 60 గొర్రెలు సజీవ దహనం...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలం, దేవులచెరువు పంచాయతీ, పల్లిగడ్డకు చెందిన శ్రీరాములు గొర్రెలు మేపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తు న్నాడు. అయితే రోజువారీగా కార్యక్రమంలో భాగంగా తన 122 గొర్రెలను మేత కోసం గ్రామ సమీపంలో ఉన్న సంద్రకొండ కు తీసుకెళ్లాడు. గొర్రెల మేతమేస్తున్న సమయం లో ఒక్కసారిగా సంద్రకొండ వెనుక వైపు నుంచిమంటలుఎగబడ్డాయి.దీంతో శ్రీరాము లు గొర్రెలను కొండలో నుంచి కిందకుతోలు కొచ్చేందుకువెళ్లాడు. ఒక్క సారిగా మంటలు వ్యాపించడంతో సుమారు 60 గొర్రెలు మంటలు ఇరుక్కుపోయి సజీవ దహనం అయ్యాయి. మరి కొన్ని గొర్రెలు మంటలో చిక్కుకొని బయటపడ్డాయి. ఈ ప్రమాదంలో శ్రీరా ములు మంటలు చిక్కు కుని బయట పడ్డాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు హుటాహుటిన కొండ ప్రాంతం చేరుకొని గొర్రెలను బయటకు తీసేందుకు ప్రయత్నిం చారు. అయితే గొర్రెలు పూర్తిగా బూడిదరం గులోమారిపోవడంతో గుర్తుపట్ట లేని స్థితిలో ఉన్నాయి.ఎస్సైనరసింహుడు, పశు వైద్యాది కారి నివేదిత రెవెన్యూ సిబ్బంది సంఘటనా స్థలానికిచేరుకొని ప్రమాదానికి గల వివరాలు సేకరించారు. అనంతరం మృతి చెందిన గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించారు. దీనిపై ఎస్సై విచారణ చేపట్టారు.

# సత్కారం అందుకున్న రచయిత గుండ్రాతి సుబ్రహ్మణ్యం గౌడ్

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** ఉగాదిని పురస్కరించుకుని అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాయచోటిలో నిర్వహిం చిన కవి సమ్మేళనంలో రాజంపేట కు చెందిన రచయిత గుండ్రాతి సుబ్ర హ్మణ్యం గౌడ్ సన్మానం అందుకున్నారు. 1980 నుండి పలు పత్రికల్లో ఈయన కథలు150 ప్రచురితమయ్యాయి. చంద మామలో 21 బేతాళ కథలు, బొమ్మరిల్లు పిల్లల మాస పత్రికలో 40 కరాళ కథలు, సాక్షి , ఈనాడు, వార్త, ప్రజాశక్తి, ఆంధ్రభూమి ఆదివారం అనుబంధాల్లో పలు కథలు ప్రచురితమ య్యాయి.రాయచోటి పట్టణ శివారులోని సుధా కన్వెన్షన్ హాల్ నందు కలెక్టర్ అధ్యక్షతన ఆదివారం ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ చామకూరి శ్రీధర్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, జిల్లా పోలీసు సూపరిండెంట్ విద్యాసాగర్ నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వై సుబ్రహ్మణ్యం, భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ తదితరుల చేతుల మీదుగా ఆయన శాలువా, పూలమాల, జ్ఞాపికలను అందుకున్నారు.



# ఉగాది వేళ శ్రీచౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

– భక్తి శ్రద్ధలతో దీలు సమర్పించిన మహిళలు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** నీరుగట్టువారిపల్లె వెలసిన శ్రీచౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయని శ్రీచౌడేశ్వరి ఆలయ కమిటీ మరియు జ్యోతి ఉత్సవ ఆహ్వాన కమిటీ ప్రకటించింది.ఇందులో భాగంగా శనివారం సాయంత్రం మహిళలు భక్తిశ్రద్ధల తో వారికి దీలు సమర్పించారు.ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి బండి పవన్ కుమార్,కోశాధికారి రామిశెట్టి రత్నమయ్యలు మాట్లాడుతూ శనివారం అమ్మవారికి దీలు మోయట,అగ్నిగుండ ప్రవేశం,జ్యోతి ఉత్స వం,అమ్మవారి లైటింగ్, పుష్ప పల్లకి ఊరే గింపు,ఉట్ల తిరుణాల శోభాయమానంగా జరిగాయన్నారు. అదే విధంగా ఆదివారం రాత్రి జ్యోతుల ఉత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మోడెం వెంకటరమణ,గౌరవ ఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప,ఆర్.నీలకంఠ,బండి నాగరాజు, కె.వి.నాగరాజు,జి లక్ష్మీ నారాయణ, ఆర్.కె. మోహన్,శ్రీరామ్ చినబాబు,ఉప్పు రామ చంద్ర,నార్నవరం వెంకటేష్,శీలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మదనపల్లెలో అట్టహాసంగా జలకన్య ఎగ్జిబిషన్ ప్రారంభం



**– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సోదరుడు జంషీర్**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని కదిరి రోడ్,టిప్పు సుల్తాన్‌గ్రౌండ్‌నందుఅంతర్జాతీయస్థాయి జలకన్య ఎగ్జిబిషన్ శనివారం అట్టహాసంగాప్రారంభమైంది.ఈ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే సోదరుడు యం.జంషీర్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించబడింది. ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జంషీరుతో పాటు, ఎగ్జిబిషన్ నిర్వాహకులు అంజిమ్,శ్రీనివాస్, రఘు, నారాయణ, భాయ్‌జాన్ లు కూడా పాల్గొని,జంషీరును శాలువాతో సత్కరించారు. ఎగ్జిబిషనులోని ఫిష్ అక్వేరియం ప్రజలను ఆకట్టుకునే విధంగా ఉంది.ఈ ఎగ్జిబిషనులో పెద్దలకు,పిల్లలకు ఆహ్లాదకరమైన అనేక రకాల రైడులు, భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కళారూ పాలు, కళాకృతులు,చిత్రాలు తినుబండా రాలు,ప్రదర్శనలు ఉన్నాయి.అన్ని వయస్సుల ప్రజలు ఈ ప్రత్యేకమైనకార్యక్రమంలోపాల్గొనిఆస్వాదిం చవచ్చు. ప్రారం భోత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలకు ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఉచితంగాప్రవేశంకల్పించారు,ఈసందర్భంగాప్రజలందరికీ స్వీట్లు, పండ్లనుపంపిణీచేసి,వారినిఆదరించారు.ప్రజలుఎగ్జిబిషన్ ను ఉచితంగా సందర్శించేఅవకాశందొరికింది.మొదటిరోజుప్రజలందరికీ ఉచిత ప్రవేశంకల్పించడం,ఉత్సాహాన్నిపెంచింది.జలకన్యఎగ్జిబిషన్ 90 రోజులుకొనసాగు తుంది ,తదుపరి రోజులలో మరిన్ని ప్రత్యేక ప్రదర్శ నలు, కార్యక్రమాలునిర్వహించబడుతాయన్నారు.ఈఎగ్జిబిషన్ ద్వారా ప్రజలకుసరికొత్త అనుభూతులు పంచాలని నిర్వాహకులు కృషిచేస్తున్నారు.

# జిల్లా ఉత్తమ ఆదర్శ రైతుగా గీధర ధర్మారెడ్డి



**ఉగాది పర్వదినం సందర్భంగా కలెక్టర్ చే సన్మానం**

**గాలివీడు,మేజర్ న్యూస్ :** గాలివీడు మండలం పేరంపల్లి పంచాయితీ కరనం రెడ్డివారిపల్లెకు చెందిన గీదర్ ధర్మారెడ్డి వ్యవసాయంలో చేసిన కృషికి గాను జిల్లాఉత్తమ ఆదర్శ రైతుగా ఎంపిక కావడం జరిగింది. జిల్లా ఉత్తమ ఆదర్శ రైతుగా ఎంపిక కావడంతో రాయచోటి పట్టణంలో నిర్వహించిన ఉగాది పుష్కరాలలో భాగంగా ఆదివారం జిల్లా కలెక్టర్ చెమకూరి శ్రీధర్, ధర్మారెడ్డిని ఘనంగా సన్మానించారు.పేరంపల్లి పంచాయతీలో ధర్మారెడ్డి వివిధ వ్యవసాయ పంటలను సాగుచేస్తూ వాటిలో అధిక దిగుబడులను సాధించారు. ముఖ్యంగా అరటి, బొప్పాయి, దోస, టమోటా, వంటి వివిధ రకాల పంటలను కూడా సాగు చేయడం జరిగింది. నిత్యం పంటల మార్పిడి చేస్తూ అందులో మెలకువలను పాటించి పంట దిగుబడికి వివిధ రకాల పద్ధతులను అవల్లంబించడం జరిగింది. ఆయన అనుసరించిన పద్ధతులు వల్ల ప్రతి పంటలో అధిక దిగుబడిని సాధించడం వల్ల ఇతనిని జిల్లా ఉత్తమ ఆదర్శ రైతు గా ఎంపిక అయ్యారు. జిల్లా ఉత్తమ ఆదర్శ రైతు అవార్డుకు ఎంపిక కావడం పట్ల రాష్ట్రమంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డికి వారి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఉత్తమ ఆదర్శ రైతు అవార్డు రావడం ఆనందంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. ఉత్తమ ఆదర్శ రైతుగా ఎంపికైన ధర్మారెడ్డికి మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు, మాజీ మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రెడ్డి ప్రసాద్ రెడ్డి, వీర రాఘవులు, పలువురు కృతజ్ఞతలు తెలుపుతూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# శీతల గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న అతికారి కృష్ణ



**– ఘనంగా సత్కరించిన కూటమి నేతలు**

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ పర్వదినాన శీతల గంగమ్మ అమ్మవారిని రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ దర్శించుకున్నారు. కూటమినేతలు ఘనంగా గజమాలవేసి శాలువాతో సత్కరించారు. మండలంలోని మాధవరం1 పార్వతిపురం గ్రామంలో ఉగాది పండుగ పర్వదినాన శీతల గంగమ్మ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు.ప్రతి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆయన అన్నారు.ప్రజా సమస్యలు ఆలకించిన సమన్వయకర్త ఎస్.కే.ఆర్ నగర్ గ్రామ మహిళలు గ్రామస్తులు మంచినీటి బోరు వసతి కల్పించాలని వేసవికాలంలో నీటితో ఇబ్బంది పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.నీటి సమస్య పరిష్కారం కోసం కొత్త బోర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఎస్సీ మహిళలు భూ సమస్యల పరిష్కరించాలని కోరగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



# అగ్నికి ఆహుతైన మామిడి చెట్లు పైపులు

**గాలివీడు,మేజర్‌న్యూస్ :** ఆకతాయిలు పెట్టిన నిప్పుకుఓ రైతుకు చెందిన మామిడి చెట్లు, డ్రిప్పు, పైపులు అహుతయ్యాయి. బాధితుని కథనం మేరకు విరాలకు వెళితే గోపనపల్లి పంచాయతీ సిద్ధవాండ్లపల్లికి చెందిన వెంకటరమణ గ్రామానికి సమీపంలో ఎనిమిదిఎకరాలలోమామిడి చెట్లను పోషిస్తూ ఉన్నానని అందులో టెంకాయ చెట్లు, నేరడి చెట్లును కూడా సాకుతున్నానని తెలిపారు. ఆదివారం ఉదయం మేము పండగ పనులలో ఇంటిదగ్గర ఉండడంతో ఎవరు గుర్తి తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని తెలిపారు. ఈ నిప్పు వల్ల 30 మామిడి, చెట్లు కొబ్బరి చెట్లు 5, నేరేడు చెట్లు 10, తోపాటు, పైపులు 5, మోటార్ వైరు 50 మీటర్లు, స్టార్టర్ ఒకటి, కేబుల్ వైరు 10 మీటర్లు,పూర్తిగాకాలిపోయాయని తెలిపారు. నిప్పు పెట్టిన తర్వాత కనుకున్నామని మేము పోయే లోపల అవన్నీ కాలిపోయాయని అనంతరం ఉన్న చెట్లను కాపాడుకున్నామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఏదైనా సహాయం చేయాలని వారు కోరారు.



# ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**– రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**– పవిత్రత క్రమశిక్షణ దాతృత్వాల మేళవింపే రంజాన్ పండుగ ఉద్దేశం**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని, రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి లు ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలనివారు తెలిపారు. ఈ రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు, దీవెనలు అందాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మంత్రిఆకాంక్షించారు. పవిత్రత, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల మేళవింపే రంజాన్ పండుగ ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన రావు, ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



# అట్టహాసంగా ఉగాది వేడుకలు



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలం లోని పట్టణం,పల్లి అని తేడా లేకుండా వేకువ జామునే ఇంటిముందు రంగురంగుల ముగ్గులతో, పచ్చటి మామిడి వేప తోరణాలతో ఉగాది కొత్త సంవత్సరం అడుగుపెడుతున్న శుభ సందర్భంగా శ్రీ విశ్వవసు నామ సంవత్సరంలో తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు ఉట్టిపడేలా, సంప్రదాయ దుస్తులతో కొత్త బట్టలు ధరించి, పిండి వంటకాలతో,ఉగాది పచ్చళ్లతో ఉగాది సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. కొన్ని గ్రామాలలో ఉగాది సందర్భంగా రాత్రి గ్రామ వీధులలో జ్యోతులు, బాణాలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయాల ముందు బలిహరణలు జరుపుకొని ముక్కుబడులు చెల్లించుకున్నారు.

# టీటీడీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన పంచాంగ శ్రవణం



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతిదేవస్థానములుహిందూ ధర్మ ప్రచార పరిషత్‌ఆధ్వర్యంలోవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరిం చుకుని నిర్వహించిన పంచాంగ శ్రవణం కార్యక్రమం ఘనంగాజరిగింది.స్థానిక మెయి న్ రోడ్డులో గలఆంజనేయస్వామిదేవాలయంలో ఆదివారం సాయంత్రం వేద పండి తులు యతిరాజం హరినాథ శర్మచే పంచా ంగశ్రవణ కార్య క్రమంజరిగింది. అనం తరం ధర్మచార్యులుగంగనపల్లి వెంకట రమణ ఉగాది ప్రాశస్త్యాన్నిగురించిభక్తాదులకు వివరిం చారు.అంతకుమునుపు ఆంజ నేయ స్వా మికి ఆలయ ధర్మకర్తపబ్బిశెట్టి సుబ్రహ్మణ్య ం నిర్వహించినఊంజల్‌సేవవైభవోపేతంగాజరి గింది.ఆలయఅర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పర్వదినం

**– వైకాపా అన్నమయ్య జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పి.ఖలీల్ అహ్మద్**

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పర్వదినమనివైకాపాఅన్నమయ్యజిల్లామాజీ ఉపాధ్యక్షులుపి.ఖలీల్‌అహ్మద్‌పేర్కొన్నారు. సోమవారం రంజాన్ పండుగను పురస్క రించుకొని నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని,30 రోజుల పాటు కఠోర ఉపవాసాలు ఉండి ముస్లిం సోదరులు అల్లాపై భక్తిని చాటుకుంటార న్నారు.ప్రతి రోజు ఉపవాస దీక్ష అనంతరం ఇచ్చే ఇఫ్తార్ విందులో పాల్గొంటే ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు.హిందూ,ముస్లింలుఐక్యతతో ఇఫ్తార్ విందులలోపాల్గొనడం మతసామంˇస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ ఏడాది ఒకే దఫాలోఉగాది,రంజాన్ పర్వదినాలు రావడం ప్రత్యేకతను సంతరిం చుకుందన్నారు.ప్రతి ఒక్కరూపర్వదినాలనుసంతోషకరమైన వాతావరణంలో జరుపు కోవాలని ఆకాంక్షించారు.



# పోలీసు ప్రధాన కార్యాలయంలో శ్రీ విశ్వావసు నామ "ఉగాది" సంబరాలు

- పాల్గొన్న జిల్లా ఎస్పీ, శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ దంపతులు - ఆరు రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడి

- జీవితంలో కష్ట సుఖాలు, కలిమిలేములకు ఇది ప్రతీక - ఈ ఉగాది పండుగ మీ జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలి - జిల్లా ఎస్పీ..



**రాయచోటి,మేజర్‌న్యూస్:** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీసు శాఖ ఏర్పాటు చేసిన "ఉగాది" వేడుకలలో సాంప్రదాయ దుస్తుల్లో జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు దంపతులు పాల్గొన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర "ఉగాది" పండుగ నేపద్యంలో, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సాంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక పూజలో పాల్గొని, పోలీసు అధికారులకు సిబ్బందికి ఉగాది పచ్చడి, ప్రసాదం, అందజేసి, ఉగాది భోజనాలు వడ్డించిన జిల్లా ఎస్పీ దంపతులు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి గ్రూప్ ఫోటో దిగి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఉగాది అంటే తెలుగు అందరికీ గుర్తుకు వచ్చే పండుగని, తీపి, పులుపు, చేదు, వగరు, ఉప్పు, కారం, ఇలా ఆరు రుచులతో కలిసిన ఉగాది పచ్చడి లాగే ప్రతి ఒక్కరి జీవితం కొనసాగాలని, ప్రతి ఒక్క పోలీసు జీవితంలో ఉగాది పచ్చడితో కూడిన జీవితం కలిగి ఉండాలని, తెలుగు వారి కొత్త సంవత్సరంలో కొత్త కొత్త ఆశలతో ముందుకు వెళ్లాలని, జిల్లా ప్రజలకు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, పోలీసు అధికా రులకు, పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూజారి పంచాంగం చదివి వినిపించారు.

**ముస్లిం సోదర, సోదరీమణులకు "రంజాన్" పండుగ శుభాకాంక్షలు : జిల్లా ఎస్పీ..**

పవిత్రమైన "రంజాన్" పండుగ ను ముస్లిం సోదర, సోదరీమణులందరూ .. సంతృప్తి, సంతోషాలతో జరుపుకోవాలని "రంజాన్" పర్వదినాన శాంతి, ప్రేమ, ఐక్యతకు ప్రతీకగా నిలవాలని, జిల్లా ఎస్పీ.వి.విద్యాసాగర్ నాయుడు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 31వ తేదీ (రేపు) సోమవారం శెలవు దినంగా ప్రకటించినందు వల్ల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించాల్సిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం) రద్దు చేసినట్లు, జిల్లా ప్రజలు (పిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ.యం.వెంకటాద్రి గారు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వి.జె.రామక్రిష్ణ, యం.పెద్దయ్య, రాయచోటి అర్బన్ సీఐ. జి.చలపతి, ట్రాఫిక్ సీఐ. యస్.విశ్వనాథరెడ్డి, ఎస్ఐలు, ఆర్ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు .





# ఆడపూరు మంచాలమ్మ దేవత అమ్మవారిని దర్శించుకున్న చమర్తి



**నందలూరు,మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం ఆడపూర్ గ్రామస్తులు ఆహ్వానం మేరకు ఆదివారం మంచాలమ్మ దేవత అమ్మవారిని దర్శించుకునీ రాజంపేట పార్లమెంట్ టిడిపిఅధ్యక్షులుచమర్తిజగన్‌మోహన్‌రాజుప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరంవారికిఆలయ సిబ్బంది శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగాసన్మానించారు. ఆడపూరుగ్రామానికిచెందిన నాగేష్ నాయుడు ఇచ్చినవిందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఆహర్ కేఫ్‌ను ప్రారంభించిన చమర్తి



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణంలో ఆదివారం ఉగాది పర్వదినాన రాజంపేట టౌన్ కు చెందిన ముత్తునేని సాయి ప్రసాద్ ఆహ్వానం మేరకు రిలయన్స్ మార్ట్ దగ్గర అహర్ కేఫ్ ను రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు రిబ్బన్ కట్ చేసి నూతన ప్రారంభోత్సవం చేయడం జరిగినది. అనంతరం చమర్తికి దుశ్యాలువా కప్పి సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు. రూరల్ అధ్యక్షుడు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు. ఒంటిమిట్ట టిడిపి అధ్యక్షుడు నరసింహారెడ్డి. కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి. క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు. టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు. కొండ శీను. బొబ్బిలి రాయుడు కరెంట్ రమణ. ఉపాధ్యక్షులు సతీష్ రాజు. పరుశురాం నాయుడు రాజంపేట యువ నాయకులు పాండురాజు. ఆనంద్. సూర్యనారాయణ రాజు. సుబ్రహ్మణ్యం నాయుడు. సిద్ధిక్. పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగినది.



# శ్రీ అభయ ఆంజనేయస్వామి తిరుణాల వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రసాద్ బాబు

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం రాయచోటి రూరల్ మండలం పెమ్మాడపల్లి గ్రామం గరుగుపల్లెలోశ్రీఅభయఆంజనేయస్వామితిరుణాల 17వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నాడు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఓర్సు రమణ కుమారుడు ఓర్సు ఆంజనేయులు వారి కుటుంబం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పెమ్మాడపల్లె గ్రామ ప్రజలు, టిడిపి నాయకులు, యువకులు ప్రసాద్ బాబుకి ఘనస్వాగతం పలికి ఆంజనేయ స్వామివారికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేయించి తీర్థప్రసాదలు అందజేశారు, ఈకార్యక్రమంలో పెమ్మాడపల్లె గ్రామ సర్పంచ్ పల్లపు వాసు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు ఓర్సు నాగేశ్వర , తెలుగుదేశం నాయకులు గణేష్, సాయిబాబా, ఓర్సు చిన్నవీరభద్ర, వల్లెపు సురేష్, పల్లపు హరి,కిరణ్, ఓర్సు సాయి , ఓర్సు చిన్నప్ప, ఓర్సు రామచంద్ర, దేరంగుల రామచంద్ర,కోటకొండ చంద్ర,పల్లపు సుబ్బయ్య,రాయల్ సుబ్బరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.







# మైనార్టీలకు రంజాన్ తోఫా పంపిణీ

**గాలివీడు,మేజర్‌న్యూస్ :** గాలివీడు మండలం, గోపనపల్లి గ్రామంలో రంజాన్ సందర్భంగా టిడిపి నాయకులు ఆవుల బయరెడ్డి, లక్కిం ఈశ్వర్ నాయుడు, నల్లబత్తిన ఇరగం రెడ్డి మరియు, దేవపట్ల రెద్దప్ప, గాలివీటి భాస్కర ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం జరిగింది. ముఖ్య అతిథిలుగా మాజీ గాలివీడు ఎంపీపీ ఆవుల వెంకటరమణరెడ్డి, గోపనపల్లి మాజీ సర్పంచ నాగార్జున నాయుడు, సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు, గీదర ఈశ్వర్ రెడ్డి ,రిటైర్‌టీచర్‌మల్లికార్జున్ నాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలోటిడిపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

